ప్రజల చేతిలో
www.ayudamdaily.com
ఆయుధం
The Common People's Voice
గురువారం | జులై 09, 2026 | సంపుటి : 7 | సంచిక : 36 | పేజీలు : 2

ప్రైవేటు మోజు వద్దు

- ప్రభుత్వ బడిలో చదివించండి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- దామెర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార కార్యక్రమం

2 లో



నేడు గవర్నర్ పర్యటన

హనుమకొండ, ఆయుధం: హన్మకొండ, వరంగల్ జిల్లాలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం పర్యటించనున్నారు. హన్మకొండ IDOC లో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శిస్తారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుంది. హన్మకొండ IDOCలో ఇరు జిల్లాల జిల్లా అధికారులతో గవర్నర్ సమీక్ష. హన్మకొండ IDOC నుండి ఆర్ట్స్ కాలేజీ వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ ర్యాలీ నీ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభిస్తారు. హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ నీ సందర్శిస్తారు. హన్మకొండ Tgtwr బాలికల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను సందర్శించిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుంది. శ్రీ భద్రకాళి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకోనున్నారు.

అభివృద్ధి చేయరు.. ప్రజల మధ్య ఉండరు



కాంట్రవర్సీలతో వార్తల్లో ఉండాలని చూస్తారు

- నేను తప్పు చేయలేదు.. వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదు
- నా పరిధి, అధికారాలు నాకు తెలుసు.. అవి అతిక్రమించలేదు
- ఎమ్మెల్యేగా అధికారులను కలిసే హక్కు ఉంది..
- అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి.. కాంట్రావర్సీల కోసం కాదు
- మంత్రి సురేఖ లేఖపై స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రికి రాసిన లేఖపై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. ''అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలి.. కాంట్రావర్సీల కోసం కాదు.. ఒక ఎమ్మెల్యేగా, ప్రజా ప్రతినిధిగా ఏ అధికారినైనా కలిసే హక్కు నాకు ఉంది, నా నియోజకవర్గ సమస్యలు తెలపడం ఒక ఎమ్మెల్యేగా నా హక్కు. నాకు రూల్స్ తెలుసు.. నేను ఎక్కడా రూల్స్ అతిక్రమించలేదు.'' అని కడియం పేర్కొన్నారు. ''బిజినెస్ రూల్స్, రాజ్యాంగ ప్రకారం.. క్యాబినెట్ ర్యాంక్ లో ఉన్నవారు మాత్రమే సమీక్ష చేస్తారు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమీక్షలో పాల్గొంటారు.'' అని గుర్తు చేశారు. అయితే నా నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధిపై సంబంధిత శాఖ కార్యాలయానికి వెళ్లి దేవాదాయ శాఖ కమిషనర్ ని కలిసానని కడియం తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్ల తో కలిసి పలు వినతి పత్రాలు అందజేశానని అన్నారు. తాను తప్పు చేయనప్పుడు ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొందరు అవగాహనా లోపంతో మాట్లాడుతున్నారని.. నా అధికారాలు, పరిమితులు ఏంటో నాకు తెలుసు. అని కడియం పేర్కొన్నారు. తనపై ఇలాంటి వార్తలు రావడం చాలా బాధగా ఉందని విచారం వ్యక్తం చేశారు.

ఉమ్మడి జిల్లాను పట్టించుకునే వారేరి?

అభివృద్ధి గురించి ఆలోచించని వారు, ప్రజల మధ్యలో ఉండని వారు కాంట్రావర్సీలు సృష్టించి వార్తల్లో ఉండాలని చూస్తారని కడియం దుయ్యబట్టారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా అనవసర విషయాలపై దృష్టి పెడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాను పట్టించుకునే వారే లేకుండా అయ్యారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దేవాదుల పై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ఎవరిదని.? ఎంజీఎం ఆసుపత్రికి సూపరింటెండెంట్ లేడు.. దానిని ఎవరూ పట్టించుకోవాలని ప్రశ్నించారు. సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం చేయాలి దాన్ని పట్టించుకునే వారే లేరని తెలిపారు. వరంగల్ మహా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి టెండర్లు పూర్తి చేయించి పనులు ప్రారంభించడానికి చొరవ తీసుకోవాల్సింది ఎవరని ప్రశ్నించారు. అధికారాన్ని ప్రజల కోసం ఉపయోగించాలని.. కాంట్రావర్సీల కోసం కాదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.

మహారాష్ట్రతో ఒప్పందం బయటపెట్టు

రాజీనామా చేస్తా: హరీశ్‌రావు

హైదరాబాద్, ఆయుధం : తుమ్మిడి హట్టి పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.2,328 కోట్లు తిన్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ''తుమ్మిడిహట్టిని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర అనుమతి ఇచ్చిందని చెప్పారు. ఒకవేళ అనుమతి ఇచ్చింది నిజమే అయితే.. రేవంత్‌రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెట్టాలి. ఆ ఒప్పందాన్ని బయటపెడితే రాజీనామా చేస్తా. వ్యాప్కోస్‌ను చెఫ్‌తో పోలుస్తూ రేవంత్‌రెడ్డి మాట్లాడారు.. అసలు వ్యాప్కోస్‌ను తెచ్చిందే కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు ఆయన కూడా వ్యాప్కోస్‌నే ఆశ్రయించారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేయట్లేదు. నీళ్లు నింపుకొనే అవకాశం ఉన్నా ప్రభుత్వం నింపట్లేదు. వరంగల్ జిల్లాలో 90శాతం చెరువులు ఎండిపోయాయి. గురుదక్షిణ చెల్లించేందుకే రేవంత్‌రెడ్డి నీళ్లను వదులుతున్నారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం నేరపూరిత నిర్లక్ష్యం. మీ నేరపూరిత నిర్లక్ష్యానికి ఉరి తీసినా తప్పు లేదు. నిన్న రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప ఒక్క నిజం కూడా లేదు. తుమ్మిడిహట్టి నిర్మాణానికి మేం అన్ని ప్రయత్నాలు చేశాం. తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్టును కావాలని మార్చలేదు. అక్కడ నీటి లభ్యత తక్కువగా ఉందని కేంద్రమే లేఖ రాసింది. సీఎం రేవంత్‌రెడ్డి తీరు.. దొంగే దొంగ అన్నట్టుగా ఉంది'' అని హరీశ్‌రావు విమర్శించారు.

న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలి

- పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత,ఐ.పి.ఎస్

హనుమకొండ, ఆయుధం: పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని భరోసాని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సందర్శించారు. ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పూల మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించడంత పాటు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు, స్టేషన్ పరిధిలో తరుచూ అధిక సంఖ్యలో జరిగే నేరాలు, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రస్తుత గ్రామాల్లో స్థితిగతులు, స్టేషన్ నిర్వహణ, పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వేణు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఉద్దేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదుదారునికి రశీదు అందజేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను పోలీస్ స్టేషన్ ఎక్కువ సేపు వేసి వుండే పరిస్థితి రాకుండా స్టేషన్ అధికారులు, సిబ్బంది చూడాలని.. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. సీపీ వెంట వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీంశర్మ, ఇన్స్పెక్టర్ వేణు, ఎస్.ఐ మనిషా వున్నారు.

పేదల పెన్నిధి వైఎస్సార్

- ఘనంగా వైఎస్సార్ జయంతి
- నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

వరంగల్, ఆయుధం: దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోనీ పోచమ్మ మైదానం సెంటర్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అయూబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎరబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం తాపత్రయపడ్డారని, రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలు ఎన్నో తీసుకొచ్చి పేదల అభ్యున్నతికి పాటుపడినరని, పేర్కొన్నారు. రాజకీయంగా మేము తెలంగాణ వాదులమైనప్పటికీ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో రంగశాయిపేట లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు, వరంగల్ శాశ్వత మంచినీటి పథకానికి, రాజీవ్ గృహకల్ప కింద ఇండ్లను తదితర పథకాలను మంజూరు చేసి శంకుస్థాపన చేసిన మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. కానీ డా. వైఎస్.రాజశేఖర్ రెడ్డి వారసులమని చెప్పుకునే పెద్దలు, గతంలో దేశాయిపేట, దూపకుంటలో పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ పట్టాల లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయించి ఇచ్చినప్పుడే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి నిజమైన నివాళులు అర్పించిన వారవుతారని ఆ విధంగా లబ్ధిదారులకు, లబ్ధి చేకూర్చే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బసవరాజు శిరిష శ్రీమన్, తత్తరి లక్ష్మణ్, జన్ను అరుణ్, దామెర సర్వేశం, ధూపం సంపత్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కురివి పరమేశ్వర్, తూర్పు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి.సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, జన్ను రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి, గిరిగిరి పుష్ప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండి బజార్ మర్చంట్ అధ్యక్షులు ఎం.డి.మాషుక్, ఓబీసీ కోఆర్డినేటర్ కోదాటి అనిల్, ఎన్ఎస్‌యూఐ నగర్ మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, బొలుగొడ్డు శ్రీనివాస్, సందెల దామోదర్, బత్తిని లింగయ్య, నరిగే శ్రీను, తోట బాలరాజు, మార్త ఆంజనేయులు, రామ యాదగిరి, అనిల్, తిరుపతి, వినోద్, లింగమూర్తి, ఎం.డి.కమాలుద్దీన్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంను కలిసిన శాగంటి

- జన్మదిన శుభాకాంక్షలు

హనుమకొండ, ఆయుధం: తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టిన రోజు వేడుకలు బుధవారం తన స్వగృహంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు మధ్య ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు పలువురు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, డాక్టర్ శాగంటి శ్రీనివాస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు

తిరుమల, ఆయుధం: తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు సూచన. జులై నుంచి సెప్టెంబర్ మధ్య పలు తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను తితిదే (TTD) రద్దు చేసింది. వివిధ పర్వదినాలు, ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకుంది. భక్తులు దీన్ని దృష్టిలో ఉంచుకుని తిరుమల యాత్రకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులు సూచించారు. ఈ మేరకు తితిదే ఓ ప్రకటన విడుదల చేసింది. ఆయా తేదీలకు ముందురోజు తిరుమలలో ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలిపింది.

వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దయిన తేదీలు

- జులై 14 కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం
- జులై 17 ఆణివార ఆస్థానం
- జులై 19 శ్రీ ఆండవన్ ఆశ్రమ స్వామీజీకి పెద్ద మర్యాద
- జులై 29 జీయర్ స్వాముల చాతుర్మాస సంకల్పం
- ఆగస్ట్ 22 పవిత్రోత్సవాలకు అంకురార్పణ
- ఆగస్ట్ 24 పవిత్రోత్సవాల రెండోరోజు సందర్భంగా పవిత్రాల సమర్పణ
- సెప్టెంబర్ 8 శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం
- సెప్టెంబర్ 14 శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
- సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు

దేవాదుల ప్రాజెక్టు భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

హనుమకొండ, ఆయుధం: జే. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ బుధవారం న్యూఢిల్లీ నుంచి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొని, భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి, జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం మిగిలి ఉన్న సుమారు 42.34 ఎకరాల భూమి సేకరణకు వేగవంతమైన చర్యలు చేపట్టామని, సంబంధిత రైతులతో సమన్వయం చేస్తూ భూసేకరణను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, పర్యవేక్షకులు జగత్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యు జీ డి ప్రాజెక్ట్ ఏర్పాటు కు విధి విధానాలను రూపొందించండి

- సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి
- యు జీ డి ప్రాజెక్ట్ పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ
- పాల్గొన్న కమిషనర్ టి.వెంకన్న

తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల పరిశీలన

హనుమకొండ, ఆయుధం: రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఈ నెల 9వ తేదీన (గురువారం) జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండలోని పెద్దమ్మ గడ్డలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల కాలేజి ఆఫ్ ఏక్సిలెన్స్ సందర్శించనున్న నేపథ్యంలో కాలేజి ఆఫ్ ఏక్సిలెన్స్ చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి, జాయింట్ కలెక్టర్ కె.రవితో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలోని మౌలిక వసతులు, కిచెన్ షెడ్, ప్లే గ్రౌండ్, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులను సందర్శించి డిజిటల్ విద్యా విధానంలో ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు.

అదేవిధంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారితో ఆత్మీయంగా మాట్లాడారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల పఠన సామర్థ్యం, అభ్యాస నైపుణ్యాలను స్వయంగా పరిశీలించి, పలు ప్రశ్నలు అడిగి వారి అవగాహనను తెలుసుకున్నారు. విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని కిచెన్ మరియు స్టోర్‌రూమ్ను పరిశీలించి, విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన, తాజా కూరగాయలు, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని అధికారులకు సూచించారు. వంటశాల, నిల్వ గదుల్లో పరిశుభ్రత (హైజీన్) ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు పోషకాహారం, సురక్షితమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గవర్నర్ పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సత్వరమే పూర్తి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ నందనూరి పద్మినితో పాటు సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్, ఆర్డీవో వెంకటేష్, ట్రైనీ కలెక్టర్ రోహిత్, జీడబ్ల్యూఎంసీ అధికారులు సీఎంహెచ్ఓ రాజారెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్, కళాశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జులై మొదటి వారంలో ట్రాఫిక్ ప్రత్యేక తనిఖీలు

- **మద్యం సేవించి వాహనాలు నడిపిన 226 మంది పట్టివేత**
- **9 మందికి జైలు శిక్ష**

వరంగల్, ఆయుధం; వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ డివిజన్ పరిధిలో జులై మొదటి వారంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 226 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడగా, 82 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడినట్లుగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్య నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన వారందరినీ వారి కుటుంబ సభ్యులతో కలిసి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం గౌరవ రెండవ తరగతి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిలో 217 మందికి జరిమానా విధించారు. మరో తొమ్మిది మంది వాహనదారులకు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ మాట్లాడుతూ, గతంలో ఏదైనా కారణంతో పోలీసు అధికారులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లలో ఉన్న మోటార్ వాహనాలను సంబంధిత యజమానులు తమ వాహనాల అసలు పత్రాలను సమర్పించి సంబంధిత అధికారులను సంప్రదించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా నగరంలో నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, వాహనాల సైలెన్సర్లను నిబంధనలకు విరుద్ధంగా మార్చి అధిక శబ్దంతో నడపడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు కోడూరు సుజాత, పిట్టల వెంకన్న, కూజా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గవర్నర్ పర్యటన

- **అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**
- **ఏర్పాట్లను సమీక్షించిన పోలీస్ కమిషనర్, కలెక్టర్లు**

హనుమకొండ, ఆయుధం: రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గురువారం హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో నిర్వహించనున్న పర్యటన నేపథ్యంలో వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గవర్నర్ పర్యటన షెడ్యూల్‌ను శాఖలవారీగా సమీక్షిస్తూ, భద్రత, ప్రోటోకాల్, ట్రాఫిక్, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు, పార్కింగ్, మీడియా నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గవర్నర్ ఉదయం ఎన్ఐటీ వరంగల్ చేరుకుని, అనంతరం హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి చేరుకొని 'సషా ముక్త్ భారత్' ర్యాలీకి జెండా ఊపి ప్రారంభిస్తారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి, మహిళలతో ముఖాముఖి నిర్వహిస్తారు.

తదుపరి హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తారు. మధ్యాహ్నం అనంతరం హనుమకొండలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీని సందర్శించి అక్కడి సేవలను పరిశీలిస్తారు. ఆ తర్వాత పెద్దమ్మగడ్డలోని *తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (బాలికల కళాశాల)*ను సందర్శించి విద్యార్థినులతో మమేకమై, విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు.

సాయంత్రం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరుతారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్, ఇరుజిల్లాల కలెక్టర్లు మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను సమయపాలనతో, అత్యంత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, భద్రతా ఏర్పాట్లలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గవర్నర్ పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి అంశాన్ని ముందస్తుగా పరిశీలించి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, వరంగల్ డీసీపీ ధారా కవిత, అదనపు కలెక్టర్లు ఎన్. రవి, సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన పోలీసు శాఖ, రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, గిరిజన సంక్షేమ, వైద్యారోగ్య, రవాణా, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖల జిల్లా అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు మోజు వద్దు... ప్రభుత్వ పాఠశాలలో చదివించండి

- **విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత**
- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**
- **దామెర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార కార్యక్రమం**

దామెర, ఆయుధం: పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాబోయే దేశ పౌరులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రైవేటు మోజు వద్దు... ప్రభుత్వ పాఠశాలలో చదివించండని తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా దామర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి అల్పాహార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని.. ముఖ్యమంత్రి విద్యారంగానికి పెద్దపీట వేశారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అరకొర చదువులతో చదువు చెపుతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాల కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలిపారు.

ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో విద్యార్థులు ఆరోగ్యంతో పాటు మేధస్సు పెరుగుతున్నదని పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని అన్నారు. మీ పిల్లలు కూడా కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని.. తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించాలని కోరారు. ప్రైవేటు మోజులో పడి వేలకు వేలు ఖర్చు పెడుతున్నారని... కానీ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాంతో పాటు మధ్యాహ్న భోజనం, ఇప్పుడు అల్పాహారం కూడా అందిస్తుందని విద్యార్థులకు కావలసిన మినరల్స్ విటమిన్స్ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతుందని తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని ఎమ్మెల్యే కోరారు

అభివృద్ధి పనులు నాణ్యతతో వేగవంతం చేయాలి

- **క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న**

వరంగల్, ఆయుధం: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, బిల్లుల చెల్లింపులకు సంబంధించిన అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బల్దియా పరిధిలోని రాంపూర్ పట్టణ ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం వరంగల్ పరిధిలోని రామన్నపేటలో డ్రైనేజీ నిర్మాణ పనులు, వాటికి సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను సమీక్షించారు. తదుపరి దేశాయిపేటలోని ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ నిర్వహణ, అభివృద్ధి పనులు, 12వ డివిజన్‌లో మున్నూరు కాపు సంఘం వద్ద సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు, పెరుక సంఘం సమీపంలో మిగిలిన అభివృద్ధి పనులు, లక్ష్మీ మేఘ టౌన్‌షిప్‌లో బీరన్నగుడి సమీపంలో హెచ్‌డీపీఈ పైప్‌లైన్ పనులు పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

అలాగే 16వ డివిజన్‌లో గోవిందరాజుల గుట్ట వద్ద నిర్మిస్తున్న ఈఎల్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ పనులు, అదే డివిజన్‌లో కొనసాగుతున్న రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. పైడిపల్లి ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు, లక్ష్మీపురంలో ఇంజనీరింగ్ విభాగం చేపడుతున్న అభివృద్ధి పనులు, జాన్‌పాక్ ప్రాంతంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు కూడా పరిశీలించారు. అదేవిధంగా చింతల్, రంగశాయిపేట, ఉర్సు ప్రాంతాల్లో పూర్తయిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను సమీక్షిస్తూ, ప్రజలకు ఉపయోగపడే పనులను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవి కుమార్, సంతోష్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రంగారావు, సురేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు రామన్న, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

వరంగల్, ఆయుధం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కొండా పటేల్ కాలనీలో స్వర్గీయ డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ.. డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇందిరమ్మ రాజ్యం కోసం పాటుపడిన గొప్ప మహానేత అని కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో కొండా పటేల్ కాలనీ అధ్యక్షుడు దౌడు నాగరాజ్, కాంగ్రెస్ నాయకులు బూర మహేందర్, ఎస్కే.ఇస్మాయిల్, సర్దార్ జస్వీర్ సింగ్ ఠాగూర్, బజరంగ్ సింగ్, శ్యామల, మార్క్ వాడపల్లి రవి, రామగిరి శ్రీవిద్య, రేణుక, హుస్సేన్, గూడూరు రవళిక, రబ్బాని, నాజియా, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి

వరంగల్, ఆయుధం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పోచం మైదాన్ 22 వ డివిజన్ లో జన్ను సినాయి ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. టీపీసీసీ చేనేత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, డివిజన్ ముఖ్య కార్యకర్తలు జన్ను ప్రమోద్, సుంచు రాము, వాస్కుల ఉదయ్, జన్ను ప్రశాంత్, సామల అనిల్, ఎమ్డీ.ఇస్మాయిల్, ఆర్ఎస్.ప్రశాంత్ నేత, కిరణ్, జన్ను అరవింద్, జన్ను పవన్, తదితరులు పాల్గొన్నారు.

యు జీ డి ప్రాజెక్ట్ ఏర్పాటు కు విధి విధానాలను రూపొందించండి

- **-సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి**
- **యు జీ డి ప్రాజెక్ట్ పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ**
- **నగరం నుండి పాల్గొన్న కమిషనర్ టి.వెంకన్న**

వరంగల్, ఆయుధం: నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జీ డి) ఏర్పాటు కోసం విధి విధానాలను రూపొందించాలని సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని సి డి ఎం ఏ కార్యాలయం నుండి యు జీ డి ప్రాజెక్ట్ పురోగతి పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరం నుండి కమిషనర్ టి.వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి డి ఎం ఏ మాట్లాడుతూ నగరానికి సంబంధించి యు జీ డి ఏర్పాటు కు డి పి ఆర్ సిద్ధం చేయడం జరిగిన నేపథ్యం లో టెండర్ ప్రక్రియ విధి విధానాలను పాటిస్తూ త్వరితం గా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్ పి వి)తరహాలో ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ (పి ఐ యు) ను అనుసరిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సి డి ఎం ఏ అన్నారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ ఈ రాజ్ కుమార్ ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు డి ఈ లు స్పందన పబ్లిక్ హెల్త్ డి ఈ లు కార్తీక్ రెడ్డి మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ ఖర్చు భరించలేక.. మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం

జాతీయం, ఆయుధం: ఉత్పాదకతను పెంచుకునే లక్ష్యంతో పలు కంపెనీలు రోజూవారీ కార్యకలాపాల్లో ఏఐ (AI) వినియోగం వైపు మొగ్గుచూపుతున్నాయి. అయితే ఏఐ కారణంగా ఖర్చులు తడిసి మోపెడవుతుండడంతో.. వాటిని తగ్గించుకోవడానికి (AI costcutting) కొత్త మార్గాలను అన్వేషిస్తున్నాయి. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ (Microsoft) కూడా ప్రస్తుతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. దీంతో ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్ మోడళ్ల వినియోగాన్ని తగ్గించి.. అంతర్గతంగా అభివృద్ధి చేసిన ఏఐ మోడళ్లను వినియోగించుకోవడానికి చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా అత్యధికంగా ఉపయోగించే రెండు ప్రోగ్రామ్‌లైన ఎక్సెల్, వర్డ్‌ల విషయంలో వినియోగదారుల ప్రాంప్ట్‌లకు ప్రతిస్పందించేందుకు తాము సొంతంగా తయారు చేసుకున్న ఎంఏఐ (MAI) మోడళ్లను మైక్రోసాఫ్ట్ ఉపయోగిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. గత నెలలో మైక్రోసాఫ్ట్ తన వార్షిక బిల్డ్ కాన్ఫరెన్స్‌లో.. ఏజెంటిక్ కోడర్, టెక్స్ట్‌టుఇమేజ్ జనరేటర్‌తో సహా ఏడు కొత్త ఎంఏఐ మోడళ్ల (MAI models)ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఏఐ ఖర్చులను తగ్గించుకునే క్రమంలోనే వీటిని అభివృద్ధి చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. కాగా ఈ విషయంపై మైక్రోసాఫ్ట్ యాజమాన్యం ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. అమెజాన్, ఉబర్, మెటా, టెస్లా, యాక్సెంచర్ వంటి ఇతర ప్రముఖ కంపెనీలు కూడా ఏఐ ఖర్చులను తగ్గించుకోవడానికి ఇటీవల కొన్ని పరిమితులను విధించాయి.

'ఉత్తమ లోగో' డిజైన్ చేస్తే రూ.లక్ష బహుమతి

- **తెలంగాణ హౌసింగ్ బోర్డు**

హైదరాబాద్, ఆయుధం: క్యూర్ కోర్ అర్బన్ రీజియన్) పరిధిలో ఎల్ఐజీ గృహ నిర్మాణ పథకానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు మరో పోటీ ప్రకటించింది. ఉత్తమ 'లోగో' డిజైన్ చేసిన వారికి రూ.లక్ష బహుమతిగా ఇవ్వనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతమ్ తెలిపారు. ఈ నెల 12 లోపు ఇన్‌స్టాగ్రామ్ లింక్ (https://www.instagram.com/p/Dahnht3zFwE/) ద్వారా లోగో సమర్పించాలని సూచించారు. ఇటీవల పథకం పేరు కోసం నిర్వహించిన పోటీకి 14వేల మంది స్పందించారని చెప్పారు. త్వరలో పేరు, విజేతను ప్రకటించి పథకం ప్రారంభోత్సవంలో బహుమతి ఇస్తామని వి.పి.గౌతమ్ తెలిపారు.

పవన్ కళ్యాణ్ అభిమాని నిరంజన్ కన్నుమూత

- **సంతాపం తెలిపిన పవన్ కళ్యాణ్, సోనూసూద్**

హన్మకొండ, ఆయుధం: ఏపీ డిప్యూటీ సీఎం,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మీయ వీరాభిమాని హనుమకొండ హనుమాన్ నగర్ కు చెందిన పొనుగంటి నిరంజన్ (17) బుధవారం హైదరాబాద్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచాడు. గత కొంతకాలంగా అరుదైన జన్యు సంబంధిత (న్యూరోమస్క్యులర్) వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ ఆరోగ్యం మరింత క్షీణించడంతో కన్నుమూశారు. నిరంజన్ మృతితో హనుమకొండలోని హనుమాన్ నగర్ తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. నిరంజన్ మృతితో తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు. ఆయన మృతి పలువురు ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సంతాపం ప్రకటించారు.

నిరంజన్ మృతి కలచివేసింది: పవన్ కళ్యాణ్ హనుమకొండకు చెందిన నిరంజన్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కొద్ది రోజుల క్రితం నిరంజన్ ఇంటికి వెళ్లి కలిసిన క్షణాలు ఇంకా తన మదిలో సజీవంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనారోగ్యంతో పోరాడుతూ తన కోసం ఎదురుచూసిన నిరంజన్ చిరునవ్వు ఎప్పటికీ మరువలేని జ్ఞాపకంగా నిలిచిపోతుందని పవన్ కళ్యాణ్ తెలిపారు.

నిరంజన్ కుటుంబానికి సోనూ సూద్ పరామర్శ హనుమకొండకు చెందిన నిరంజన్ కుటుంబ సభ్యులతో ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోనూ సూద్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. నిరంజన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించిన ఆయన, అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు సోనూ సూద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695